# ఎర్రజెండాల నడుమ ముగిసిన జర్నలిస్ట్ మంద సత్యానందం దహన సంస్కారాలు....









**బైక్‌లు ఢీకొని 'విజన్ ఆంధ్ర' విలేకరి మంద సత్యానందం దుర్మరణం!...**
**శోకసంద్రంలో గోవిందాపురం (ఎల్)...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 04 తెలుగు జ్యోతి ప్రతినిధి:

బోనకల్ రోడ్డు ప్రమాదం రూపంలో వచ్చిన మృత్యువు ఒక జర్నలిస్ట్ ప్రాణాలను బలిగొనగా.. నిత్యం ప్రజాసమస్యలపై గళమెత్తే ఆ కలం శాశ్వతంగా మూతపడింది. బోనకల్ మండలంలో సోమవారం రాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో, గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన 'విజన్ ఆంధ్ర' ప్రింట్ మీడియా విలేకరి మంద సత్యానందం (35) ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు.ఈ విషాద సంఘటన స్థానికంగా, పాత్రికేయ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని నింపింది.సాఫీగా సాగుతున్న ప్రయాణంలో ఒక్కసారిగా ఘోరం పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గోవిందాపురం (ఎల్ )గ్రామానికి చెందిన మంద సత్యానందం తన ద్విచక్రవాహనంపై బోనకల్ వైపు వస్తుండగా, రావినూతల సమీపంలోని వే-బ్రిడ్జి వద్ద ఎదురుగా బోనకల్ వైపు నుంచి రావినూతల వైపు వెళ్తున్న మరో ద్విచక్రవాహనం అతివేగంతో వచ్చి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు సత్యానందం తలకు తీవ్ర గాయమై, అధిక రక్తస్రావం కావడం వల్ల ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.?ఈ ప్రమాదంలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోటపర్తి సాయి, కాంపాటి నాగయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా బాధితులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

**కేసు నమోదు.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు..**

సమాచారం అందుకున్న వెంటనే బోనకల్ ఎస్.ఐ మాచినేని రవి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్.ఐ తెలిపారు. అకాల మరణం చెందిన సత్యానందానికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది.

**ఎర్రజెండాల నీడలో కడసారి వీడ్కోలు...**

మంగళవారం ఉదయం గోవిందాపురం గ్రామంలో మంద సత్యానందం పార్థివదేహానికి పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. సిపిఎం నాయకులు, మధిర ప్రెస్ క్లబ్, ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చి అశ్రునయనాల మధ్య ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు.సత్యానందం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన అంతిమ ఊరేగింపు ఎర్రజెండాల నీడలో జరగ్గా, కంటిపాపలా చూసుకునే ఆత్మీయులు, మిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య దహన సంస్కారాలు పూర్తయ్యాయి.

**తీరని జ్ఞాపకాలు... ఆగని కన్నీళ్లు: భావోద్వేగానికి గురైన బోనకల్ ప్రెస్ అధ్యక్షులు డేగల వేలాద్రి!..**

ప్రజాప్రయోజనాల కోసం శ్రమించిన ఒక జర్నలిస్ట్ జీవితం ఇలా అకాలంగా ముగిసిపోవడం పట్ల ప్రాంతీయ పాత్రికేయ లోకం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.నిన్నటి వరకూ సన్నిహితులతో సరదాగా మాట్లాడిన ఆయన ఆకస్మిక మరణాన్ని పాత్రికేయులు నమ్మలేకున్నారు.మంగళవారం మధ్యాహ్నం ప్రముఖులు,జర్నలిస్టులు అశృనయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి,సత్యానందం మృతదేహానికి జర్నలిస్టులు కన్నీటి వీడ్కోలు పలికారు, సత్యానందం కు తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి కన్నీటి పర్యంతమయ్యారు.తమ మిత్రుడు మా నుంచి దూరం ఐనా,తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.సత్యానందం మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ తేనె వెంకటేశ్వర్లు,యార్లగడ్డ శ్రీనివాసరావు,రేగళ్ల శ్రీనివాసరావు,భుక్యా శ్రీనివాసరావు,యార్లగడ్డ శ్రీనివాసరావు,షేక్ బడే సాహెబ్,షేక్ పెంటు సాహెబ్,యంగల గౌతం, మాగి ముఖేష్,షేక్ మదర్ సాహెబ్,షేక్ బాజీ షరీఫ్,నాగటి రాజశేఖర్,తగరం రమేష్,మంద అశోక్ , స్నేహితులు ఉన్నారు.

# అశ్రునయనాల మధ్య జర్నలిస్ట్ సత్యానందం అంతిమయాత్ర...

**శోకసముద్రంలో గోవిందాపురం 'ఎల్'..**
**కన్నీటిపర్యంతమైన బంధువులు, విలేకరులు...**
**భారీగా తరలివచ్చిన సీపీఎం శ్రేణులు,**
**ప్రజాసంఘాలు,రాజకీయ నాయకులు...**
**సత్యానందం మృతి పట్ల సీపీఎం రాష్ట్ర నాయకత్వం,**
**టీడబ్ల్యూజేఎఫ్ తీవ్ర సంతాపం...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 04 తెలుగు జ్యోతి ప్రతినిధి:







బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన సీపీఎం క్రియాశీల సభ్యుడు, 'విజన్ ఆంధ్ర' దినపత్రిక రిపోర్టర్ మంద సత్యానందం (36) దహన సంస్కారాలు మంగళవారం అశ్రునయనాల మధ్య ముగిశాయి. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని రావినూతల ఆర్‌ఓబీ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యానందం దుర్మరణం చెందిన సంగతి విదితమే. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మంగళవారం భౌతికకాయాన్ని గోవిందాపురం 'ఎల్'కు తరలించగా, గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.?భర్త మృతదేహాన్ని చూసి భార్య సుమ, అత్త గుండెలవిసేలా రోధించిన తీరు స్థానికులను తీవ్రంగా కలచివేసింది. సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో సత్యానందం పార్థివదేహాన్ని ఉంచి స్మశాన వాటిక వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి దహన సంస్కారాలు నిర్వహించారు.

**నాయకుల తీవ్ర సంతాపం ఎర్రజండాతో నివాళులు..**

సత్యానందం అకాల మరణం పట్ల సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గోవిందాపురం 'ఎల్'లో సీపీఎం సీనియర్ నాయకులు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ సత్యానందం భౌతికకాయంపై సీపీఎం ఎర్రజండా కప్పి జోహార్లు అర్పించారు.?ఈ అంతిమయాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు తదితరులు వాహనంపైనే ఉండి అంతిమయాత్రను ముందుండి నడిపించారు.

**పోటెత్తిన జర్నలిస్టు లోకం.ప్రజాప్రతినిధులు...**

సత్యానందం భౌతికకాయానికి టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా కార్యదర్శి పల్లా కొండలరావు, షేక్ అర్షద్ ఖాన్, ఇంటి ప్రసాద్, నవతెలంగాణ సర్క్యులేషన్ జిల్లా ఇన్చార్జి ఇరుగు వెంకటేశ్వర్లు పాల్గొని అంజలి ఘటించారు. ?అలాగే బోనకల్,చింతకాని మండలాలకు చెందిన విలేకరులు యార్లగడ్డ శ్రీనివాసరావు, రేగళ్ల శ్రీనివాసరావు, భుక్యా శ్రీనివాసరావు, డేగల వేలాద్రి, షేక్ బడే సాహెబ్, షేక్ పెంటు సాహెబ్, యంగల గౌతం,మాగి ముఖేష్, తగరం రమేష్, మంద అశోక్, ఇరుగు పుల్లారావు, పెరిక నాగేశ్వరరావు, తూము నరసింహారావు తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు. ఈ అంత్యక్రియల్లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, గ్రామ సర్పంచ్ మంద కరుణ, రామాపురం మాజీ సర్పంచ్ కొండ నాగేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జక్కుల రామారావు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, స్థానిక సర్పంచులు జ్యోతి, కాటేపల్లి అశ్విని చంద్రశేఖర్, ఉపసర్పంచ్ బానోతు కొండ, నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, బెజవాడ మల్లికార్జునరావు తదితరులు హాజరై నివాళులర్పించారు.

## మియాపూర్ డివిజన్ పలు ప్రాంతాలలో సర్ కార్యక్రమాలను పరిశీలించిన సంగీత వీరేందర్ గౌడ్..



తెలుగుజ్యోతి, మియాపూర్ ఆగష్టు 4:

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సర్ ఓటర్ క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో సర్ జరుగుతున్న ఓటర్ ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన మాజీ వార్డ్ కమిటీ మెంబెర్ సంగీత వీరేందర్ గౌడ్. మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ లోని విడియా కాలనీ, ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్, జేపీ నగర్ కమిటీ హాల్ లోని పలు కేంద్రాలలో పరిశీలన చేసి ఓటర్ నమోదు ప్రక్రియ ఎంతవరకు జరిగింది, ఇంకా ఎంత మంది నమోదుకు రానివారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 10 వ తేదీ లోగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరి గా నమోదు ప్రక్రియ ను వినియోగించుకోవాలని తెలియజేశారు. సర్ కార్యక్రమ నిర్వాహక కేంద్రం లో బి ల్ ఓ లు, బి ల్ ఏ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ ,మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,బ్రహ్మానందం నాగరాజు ,అజయ్ రెడ్డి, ఉయ్యూరు రామారావు మరియు కాలనీవాసులు మహేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## సాంప్రదాయాలను కాపాడుకుందాం..





సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ , బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక 4 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో అత్యంత వైభవంగా ఎల్లమ్మ బోనాల వేడుకలు. ఇప్పుడు నేను పోతరాజుల విన్యాసాలు, ఎడ్ల పండ్ల ఊరేగింపులో మారుమోగిన వీధులు. ప్రత్యేకంగా ఆలరించిన ఎడ్ల పండ్లకు( సి జీ ఆర్ (ట్రస్టు) బహుమతుల పంపిణీ. విజేతలకు రూపాయలు 15,000/రూపాయలు 10,000/మిగతా మిగతా బండ్లకు రూపాలు 5000 చొప్పున ప్రోత్సాహకం.మన సంస్కృతి, సాంధాలను కాపాడుకుంటూ పండగలను వైభవంగా నిర్వహించుకోవాలని( సిజిఆర్ (ట్రస్ట్) చైర్మన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గుమ్మడిదల పురపాలక కేంద్రంలో మంగళవారం ఎల్లమ్మ బోనాల వేడుకలను దేవాలయ కమిటీ, గ్రామ పెద్దలు, నాయకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శివసత్తుల శిగాలు, పోతురాజుల విన్యాసాల నడుమ అమ్మవారికి ప్రత్యేకంగా ఎడ్ల బండ్లను కట్టి గ్రామ బొడ్డునా నుంచి ఎల్లమ్మ దేవాలయం వరకు కోలాహలంగా ఊరేగించారు.

**(సి జి ఆర్ ట్రస్ట్) తరపున నగదు బహుమతులు.**

ఈ సాంప్రదాయాన్ని, గ్రామీణ సంస్కృతిని ప్రోత్సహించ దిశగా (డిజిఆర్ ట్రస్ట్) తరపున ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నగదు బహుమతులు ప్రోత్సాహక విరాళాలను అందజేశారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లపందలో పి వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి, ఎడ్ల బండి మొదటి బహుమతిగా, 15,0000. వేల రూపాయలు. కురుమ సంఘం ఎడ్ల బండి రెండో బహుమతిగా రూపాయలు 10,000/ అందుకుంది అలాగే ఊరేగింపులో పాల్గొన్న మిగతా అన్ని ఎడ్ల పండ్లకు, రూపాయలు 5,000,చొప్పున ప్రోత్సాకవిలాన్ని అందజేశారు. బహుమతులను తహసిల్దార్ పరమేశం, ఎస్సై అరుణ్ కుమార్ చేతుల మీదుగా విజయదులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న పావని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్రెడ్డి, వాడు కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ట్రస్ట్ సభ్యులు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

